నేటి దినపత్రిక
# సూర్య
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
బుధవారం । 6 । మార్చి । 2024 । పేజీలు : 10


## కాంగ్రెస్ గూటికి కార్పొరేటర్లు

- బీఆర్ఎస్‌ను వీడి హస్తం పార్టీలో చేరిక
- స్వాగతం పలికిన కొండా దంపతులు
- ఊహాగానాలకు తెర



7 లో

# ప్రతి నియోజకవర్గ ఎమ్మెల్యేలకు రూ. 10 కోట్లు



## ఎస్డిఎఫ్ కింద మంజూరు పనులకు ఇన్చార్జ్ మంత్రి అమోదం తప్పని సరి

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 05, ప్రతి నియోజకవర్గ ఎమ్మెల్యే లకు రూ. 10 కోట్లు ప్రభుత్వం నిధులు కేటాయించింది. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఏర్పడిన తరువాత తొలి సారిగా ఎమ్మెల్యేలకు నిధులు మంజూరు చేసింది. ఎస్డిఎఫ్ (స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ) పేరుతో ఒక్కో నియోజకవర్గానికి రూ. 10 కోట్ల చొప్పున నిధులు కేటాయించింది. ఈ మేరకు ఇటీవల ప్రభుత్వం నుంచి జిల్లా అధికారులకు ఉత్తర్వులు జారీ అయినట్లు తెలిసింది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 12 నియోజకవర్గాలకు నిధులు రానున్నాయి. సాధారణంగా ఎమ్మెల్యే లకు సీడిఎఫ్ కింద ఏటా నిధులు మంజూరు చేస్తుంది మిగతా 2లో..

## త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల స్కీం



- రాహుల్ గాంధీని ప్రధాని చేయాలి... ప్రతి పేద గడపకు మా పథకాలు
- ఇందిరమ్మ పాలనలో ప్రజలకు సంక్షేమం
- బీఆర్ఎస్ హయాంలో యుతకు మొండి చేయి
- ఇందిరమ్మ పాలనలో ప్రతి పేదవారి సొంతింటి కల సాకారం
- అసెంబ్లీ కి రావడానికి సహకరించని ఆరోగ్యం
- నల్లగొండ సభకు వెళ్లేందుకు మాత్రం సహకరిస్తుంది ఆరోగ్యం
- రెవెన్యూ, గృహ, ఐఅండ్ పీఆర్ మంత్రి పొంగులేటి

8 లో

## మహాశివరాత్రి వేడుకకు ముస్తాబవుతున్న రామప్ప



### ఈనెల 8 నుండి 10 వరకు ఉత్సవాలు

### ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతున్నట్టు

### ఈవో బిల్ల శ్రీనివాస్ వెల్లడి

వెంకటాపూర్ (రామప్ప) మార్చి 5 (మేజర్ న్యూస్ సూర్య) : ప్రపంచ క్యాతి పొందిన రామప్ప ఆలయం మహాశివరాత్రి వేడుకలకు ముస్తాబవుతుంది. ఈనెల 8 నుండి 10వ తేదీ వరకు మహాశివరాత్రి పర్వదినాన్ని మిగతా 2లో..

# ప్రతి నియోజకవర్గ ఎమ్మెల్యేలకు రూ. 10 కోట్లు

మొదటి పేజీ తరువాయి..

ఈ నిధులతో సంబంధం లేకుండా ఈ సారి ఎమ్మెల్యేలకు రూ. పది కోట్ల చొప్పున నిధులు ప్రభుత్వం ఇవ్వనుంది. వీటిని ఏ అవసరాలకు వినియోగించాలనే దానిపై ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసింది.

### ఇన్చార్జ్ మంత్రి అమోదం తప్పని సరి...

ఈ ఎస్ డిఎఫ్ నిధులకు సంబంధించి పనుల ప్రతిపాదనలకు జిల్లా ఇన్చార్జ్ మంత్రి అమోదం తప్పని సరి చేస్తూ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిసింది. దీంతో ఎమ్మెల్యేలు ఈ పనులకు ప్రతిపాదించాలంటే ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్ చార్జ్ మంత్రిగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆమోదం తప్పక ఉండాలి. ఇప్పటికే జిల్లాలో కొంత మంది వీటి పై దృష్టి సారిస్తున్నట్లు తెలిసింది. అయితే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలున్న నియోజకవర్గాల్లో ఆయా ఎమ్మెల్యేలు ప్రతిపాదించిన పనులకు ఇన్ చార్జ్ మంత్రి అమోద ముద్ర పడుతుందా లేదా స్థానికంగా న ఉన్న అధికార కాంగ్రెస్ నేతలు ఇచ్చే పనులకు ఆమోదం లభిస్తుందా అనేది వేచి చూడాల్సిందే.

### తాగు నీట అవసరాలకు, ప్రభుత్వ పాఠశాలలకు....

ప్రభుత్వం ఇచ్చే రూ. 10 కోట్ల నిధుల్లో వేసవిలో తాగునీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని రూ. కోటి నిధులను తాగునీటి అవసరాలకు వాడుకోవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మరో 2 కోట్లు తప్పని సరిగాప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల అభివృద్ధి, మరమ్మతుల కోసం వినియో గించాల్సి ఉంటుంది. పరిపాలన ఖర్చులు పోగా మిగిలిన నిధులు ఇతర పనులకు ఎమ్మెల్యేలు ప్రతిపాదించాల్సి ఉంటుంది. కార్యకర్తలకు కలిసొచ్చే సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం పనులనే ఎమ్మెల్యేలు ప్రతిపాదించే అవకాశాలు ఉన్నాయి.



## మహాశివరాత్రి వేడుకకు

# ముస్తాబవుతున్న రామప్ప

మొదటి పేజీ తరువాయి..



పురస్కరించుకొని ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో బిల్ల శ్రీనివాస్ సూర్యప్రతినిధికి వివరించారు. మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పెద్ద ఎత్తున భక్తులు రామప్ప తరలిరానున్న నేపథ్యంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ తరపున చేస్తున్న ఏర్పాట్లను సూర్య ప్రతినిధికి ఆలయ ఈవో బిల్ల శ్రీనివాస్ వివరించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవాదాయ శాఖ తరపున అన్ని ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, ఇప్పటికే శివ కళ్యాణ ఆహ్వాన పత్రికలను పలువురు ప్రముఖులకు అందజేసినట్టు వివరించారు. ప్రజా ప్రతినిధులు, దేవదాయ శాఖ అధికారులు, పోలీస్ శాఖ వారి సమిష్టి కృషితో శివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నామని ఆయన వివరించారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేస్తున్నామని, విఐపి పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశామని, శివరాత్రి పర్వదిన పురస్కరించుకొని భక్తులకు త్రాగునీటి సౌకర్యం, అన్ని వసతులు కల్పించే దిశగా చర్యలు చేపడుతున్నామని ఆయన వివరించారు. ఈనెల 8న మహాశివరాత్రి ఉత్సవాల కార్యక్రమ వివరాలను ఆయన వెల్లడించారు 8న ఉదయం 4:30 గంటలకు సుప్రభాతం, 6 గంటలకు గణపతి పూజ, అఖండ దీపారాధన, పుణ్యాహవాచనం, అంకురార్పణ, రక్షబంధనం, రిత్వికారణం, సామాజిక రుద్రాభిషేకాలు, రాత్రి 10 గంటలకు స్వామి వారి కళ్యాణ మహోత్సవము, జాగరణ జరుగుతుంది. 9న ఉదయం 5 గంటలకు సుప్రభాతం, గణపతి పూజా, రుద్రాభిషేకం, 11 గంటల నుంచి గణపతి పూజ, గ్రహారాధన, వీరభద్ర పల్లేరం, సాయంత్రం భద్రకాళి పూజ, సహస్ర నామార్చన, బలిహరణ, రాత్రి దీపోత్సవం, 10న తెల్లవారి 4 గంటలకు అగ్ని గుండంలో నడిచే కార్యక్రమం ఉంటుందని వివరించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# అర్హులందరికీ గ్యారెంటీ పథకాల లబ్ది చేకూరేలా చర్యలు

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



ములుగు, సూర్యప్రతినిధి మార్చ్ 5 (మేజర్ న్యూస్): అర్హులందరికీ ప్రభుత్వ గ్యారెంటీ పథకాల లబ్ది చేకూరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి లతో కలిసి ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటు, సాఫ్ట్ వేర్ లో వివరాల నమోదుపై మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటు, ప్రజాపాలన సాఫ్ట్ వేర్ ద్వారా లబ్ధిదారుల వివరాల నమోదు, అర్హులకు గ్యారెంటీ పథకాలు అందేలా తీసుకోవాల్సిన చర్యలపై పలు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి గ్యారెంటీ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని, ప్రతి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో, అదేవిధంగా మున్సిపాలిటీలలో అవసరమైన మేర ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయి నుంచి స్వీకరించిన దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేశామని, తెల్లరేషన్ కార్డు, ఆధార్ కార్డు వివరాలు, గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్ మీటర్ నెంబర్ వివరాలు లింక్ ఉన్న దరఖాస్తుదారులకు ఇప్పటికే ప్రభుత్వం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. గృహ జ్యోతి క్రింద ఎంపికైన లబ్ధిదారులకు జీరో బిల్లులు పంపిణీ చేస్తున్నామని, ప్రజా పాలన దరఖాస్తు సమయం లో వివరాలు సరిగ్గా నమోదు చేసుకోని దరఖాస్తు దారులు ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా తప్పు లను సవరించుకోవచ్చు అని కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలం లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవల కేంద్రాలలో నూతన దరఖాస్తులను స్వీకరించడం లేదని ప్రజలు ఎలాంటి వదంతులు నమ్మకూడదని అన్నారు. ప్రజలు తమ తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్ మీటర్ నెంబర్ వివరాలను తీసుకుని వచ్చి ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా గృహ జ్యోతి, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాలలో తమ అర్హతను పరిశీలించి వివరాలు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ప్రజా పాలన సేవా కేంద్రాల్లో వినియోగించే సాఫ్ట్వేర్ పనితీరును క్షేత్రస్థాయి సిబ్బందికి సంపూర్ణంగా వివరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. లబ్ధిదారుల ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డు వివరాల ద్వారా ప్రజా పాలన దరఖాస్తును గుర్తించాలని, అనంతరం తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, గ్యాస్ కనెక్షన్ నెంబర్/విద్యుత్ మీటర్ నెంబర్ మ్యాచ్ ఐతే సదరు లబ్ధిదారులను గ్యారంటీ పథకాల క్రింద ఎంపిక చేసామని, వివరాలు మ్యాచ్ కాని పక్షంలో మరోసారి సరైన వివరాలు నమోదు చేయాలని అన్నారు. తెల్ల రేషన్ కార్డు వివరాలను ముందుగా వ్యాలిడేట్ చేయాలని, ముందస్తుగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారినిగా గుర్తించిన తర్వాత సదరు దరఖాస్తుదారులు అందించే గ్యాస్ కనెక్షన్ నెంబర్ వివరాలు, విద్యుత్ మీటర్ నెంబర్ వివరాలు వ్యాలిడేట్ చేయాలని అన్నారు. ఈ వీడియో సమావేశంలో మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్పిపై తప్పుడు ప్రసారాన్ని ఖండిస్తున్నాం

## బిఎస్పి జిల్లా అధ్యక్షులు అమ్మ ఒడి శ్రీనివాస్



పరకాల, మార్చి 05, సూర్య న్యూస్: బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై తప్పుడు కథనాలను ప్రచురించిన ఛానల్ తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామనిబిఎస్పి హనుమకొండ జిల్లా అధ్యక్షులు అమ్మ ఒడి శ్రీనివాస్ ఎల్తూరి , పరకాల అసెంబ్లీ ఇన్ చార్జ్లు అముదాలపెల్లి మల్లేశం గౌడ్, పెండ్యాల మహేందర్ లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం ప్రజా సేవ కోసం ఉన్నత ఉద్యోగాన్ని వదిలి ప్రజా క్షేత్రంలో ప్రజల పై నిరంతరం ప్రజా పోరాటాలు , బహుజన ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తున్న బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీ ణ్ కుమార్ బీఆర్ఎస్లో కలుస్తున్నట్లు వార్తాలను ప్రచారం చేయబడిన వార్తలను ప్రజలను పక్క దొవ పట్టించేవని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సమావేశంలో మేకల విష్ణు, కళ్యాణ్ రాజ్, శనిగరపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన సేవా కేంద్రాలలో

# లబ్దిదారుల పూర్తి వివరాలను నమోదు చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 05 , మేజర్ న్యూస్ : ప్రజాపాలన సేవా కేంద్రాలలో లబ్దిదారుల పూర్తి వివరాలను నమోదు చేసే విధంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. మంగ ళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని ఎంపి డిఓలు, జిడబ్ల్యూఎంసి, పరకాల పురపాలక శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులలో మహాలక్ష్మి , గృహజ్యోతి పథకాలకు సంబంధించిన సరైన వివరాలను నమోదు చేసేందుకు ఎంపిడిఓ , మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా గ్యాస్, గృహజ్యోతి పథకాల కు దరఖాస్తు చేసుకున్న ప్రజలు ఏమైనా వివరాలు ఇవ్వనట్లయితే వాటిని సరి చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మహాలక్ష్మి పథకానికి సంబంధించి గ్యాస్ కనెక్షన్ నెంబరు , గృహజ్యోతి





సంబంధించిన విద్యుత్ మీటర్ నెంబర్ తో పాటు రేషన్ కార్డ్, ఆధార్ కార్డు పూర్తి వివరాలు ప్రజా పాలన దరఖాస్తులో ఉండాలన్నారు. ప్రజా పాలన దరఖాస్తులలో గ్యాస్ నెంబరు, విద్యుత్ సర్వీస్ నెంబర్ ఇవ్వాలని పేర్కొన్నారు. అసమగ్ర వివరాలను ఇచ్చిన వారు ఎంపిడిఓ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసి న ప్రజా పాలన సేవా కేంద్రాలలో సరి చేసుకునేలా అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రజల నుండి వచ్చే వివరాలను ఎలాంటి తప్పులకు చోటు చేసుకుండా ఆపరేటర్లు నమోదు చేసే విధంగా ఎంపిడిఓలు కృషి చేయాలన్నారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, జడ్పి సీఈఓ విద్యాలత, డిపిఓ లక్ష్మీ రమాకాంత్ , డిఆర్డిఓ నాగ పద్మజ, కాజిపేట మున్సిపల్ డిప్యూటి కమిషనర్ రవీందర్ , పరకాల పురపాలక శాఖ కమిషనర్ నరసింహ , ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్నీ
# తనిఖీ చేసిన పసర సీఐ, ఎస్సై



గోవిందరావుపేట, మార్చి 5 (మేజర్ న్యూస్ సూర్య): ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని మంగళవారం పస్రా సీఐ శంకర్ ఎస్సై షేక్ మస్తాన్ తనిఖీ చేశారు. పసర సీఐ వి శంకర్, ఎస్సై షేక్ మస్తాన్ తో కలిసి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రంను సందర్శించడం జరిగింది. అక్కడ ఉన్నటువంటి అధికారుల ద్వారా పరీక్ష జరుగుతున్న తీరును అడిగి తెలుసుకోవటం జరిగింది. ఈ సందర్భంగా సీఐ శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి మాస్ కాపీయింగ్ పాల్పడకుండా కట్టు దిట్టమైన చర్యలు చేపట్టామన్నారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని అవసరమైన చర్యలు తీసుకున్నామన్నారు.

## నూతన ఎంపీడీవోను కలిసిన కాంగ్రెస్ నేతలు



గోవిందరావుపేట, మార్చి 5 (మేజర్ న్యూస్ సూర్య): ధర్మసాగర్ మండలం నుండి గోవిందరావుపేట మండలానికి ఎంపిడివో గా బదిలీ పై వచ్చి భాధ్యతలు చేపట్టిన గార్లపాటి జవహర్ రెడ్డిని, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ, జిల్లా కార్యదర్శి గనపాక సుధాకర్ మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతు తెలంగాణ రాష్టంలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజా సంక్షేమంలో భాగంగా సిఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన నిర్వహిస్తున్నారు, ఆర్థికంగా వెనుకబడిన ప్రజల అభివృద్ధి కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేరేందుకు ప్రభుత్వ అధికారులుగా కృషి చేయాలని వారిని కోరారు. అంతే కాకుండా ప్రజా సమస్యలు తీర్చుటకు అందుబాటులో ఉండాలని ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసీ సెల్ ప్రధాన కార్యదర్శి కాసర్ల రాంబాబు, చల్వాయి గ్రామ కమిటీ కార్యదర్శి కందాల వెంకన్న, సీనియర్ నాయకులు చుక్క కొమురయ్య, మండల కమిటీ మహిళా నాయకురాలు గోపిదాస్ వజ్రమ్మ, ఎండీ మజిత, ఎండీ సజనా తదితరులు పాల్గొన్నారు

## సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి విరాళాల సేకరణ



పర్వతగిరి ( మార్చ్ 5 )సూర్య న్యూస్: పర్వతగిరి మండలం వడ్లకొండలో రంగనాయకుల స్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కొరకు జుట్టుకొండ కొమరమ్మ-సాయిలు గార్ల కుమారుడు రమేష్-ఉమా దంపతులు వడ్లకొండ గ్రామ వాస్తవ్యులు తమ వంతు సహాయంగా విరాళం 50,116/- అక్షరాల యాభై వెయ్యిల నూట పదహార్లు నగదు రూపకంగా ఇచ్చినారు.వారిని వారి కుటుంబ సభ్యులను ఆ భగవంతుడు ఎల్లవేళలా చల్లగా చూడాలని వడ్లకొండ గ్రామస్తులుకోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో వడ్లకొండ మాజీ సర్పంచ్ అమ అమ్మడ గాని రాజు యాదవ్ గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు



## బాధ్యతలు స్వీకరించి
# కలెక్టర్‌ను కలిసిన డిపిఆర్వో



మహబూబాబాద్ ప్రతినిధి, మార్చి5,మేజర్ న్యూస్(సూర్య): జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ జిల్లా అధికారిగా రాజేంద్రప్రసాద్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. మహబూబాబాద్ జిల్లాలోని కురవి మండల కేంద్రంలో శ్రీ వీరభద్ర స్వామి,భద్రకాళి సమేత ఆలయంలో పూజలు నిర్వహించారు. జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్ లను మర్యాదపూర్వకంగా కలిసి పులామొక్కలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## అక్రమ లేఅవుట్ ద్వారా ప్లాట్లు
## విక్రయిస్తే చట్టపరంగా చర్యలు

### తాసిల్దార్ నెల్లుట్ల సృజన్ కుమార్



గోవిందరావుపేట, మార్చ్ 5 (మేజర్ న్యూస్ సూర్య) : మండలంలో కొంతమంది నిబంధనలకు విరుద్ధంగా అక్రమ లేఅవుట్ల ద్వారా ప్లాట్లు విక్రయిస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని అక్రమ లేఔట్‌లపై చట్టపరంగా చర్యలు తప్పవని తాసిల్దార్ నెల్లుట్ల సృజన్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలో ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా అక్రమాలు చేపడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## ఈ నెల10న సావిత్రి భాయి
## పూలే విగ్రహావిష్కరణ

### చీకటి వెంకట్రాం నర్సయ్య



కేసముద్రం, మార్చి 5, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో టి.పి.టి.ఎఫ్.జిల్లా కార్యాలయం ముందు మార్చి 10వ,తేదీన జరిగే సావిత్రి భాయి పూలే విగ్రహావిష్కరణ,మహిళ సదస్సు కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని టీపీటీఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు సీఎచ్.వెంకట్రాం నర్సయ్య పిలుపునిచ్చారు.ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనం లో విగ్రహావిష్కరణ కార్య క్రమం కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో మండల శాఖ అధ్యక్షులు చీకటి వెంకట్రాం నర్సయ్య మాట్లాడుతూ.. .భారత దేశంలో బాలిక విద్య కు బాటలు పరిచిన సావిత్రి భాయి పూలే స్ఫూర్తితో అందరూ విద్యాభివృద్ధికి తోడ్పాటు చేయాలని అన్నారు.ఆ మహనీయు రాలి విగ్రహం ఏర్పాటు కార్యక్రమానికి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ భాద్యులు ఎన్. నర్సింహ రాజు, ఎస్కె. మునీర్ అహ్మద్, జి.మోహన కృష్ణ, జి. గోవర్ధన్,యు.ప్రణయ్ కుమార్,ఉపాధ్యాయిని లు ఎస్.రాధిక, వై. కరుణ, ఎన్. కృష్ణవేణి, వి.స్వర్ణలత, ఏ.ప్రణీత పాల్గొన్నారు.

## సిఐ, ఎస్ఐలను మర్యాద పూర్వకంగా
## కలిసిన కాంగ్రెస్ నాయకులు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): నెక్కొండ సర్కిల్ నూతన సిఐ చంద్రమోహన్, చెన్నారావుపేట నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన గూడ అరుణ్ కుమార్ లను కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. చెన్నారావుపేట కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు చెన్నారవుపేట పోలీస్ స్టేషన్ కి వెళ్లి నూతన సిఐ చంద్రమోహన్, ఎస్ఐ గూడ అరుణ్ కుమార్ లను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ఎంపిటిసి, ఆయా గ్రామాల కాంగ్రెస్ అద్యక్షులు, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యువజన కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు అండగా ఉంటా :ఎమ్మెల్యే నాగరాజు

పర్వతగిరి (మార్చ్ 5 )సూర్య న్యూస్: వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని మోత్యతండా లో దుర్గమ్మ పండుగ నిమిత్తం టెంట్ (పాండా) వేస్తుం డగా ప్రమాదవశాత్తు11 కెవి కరెంట్ వైర్లు తదిలి ముగ్గురు సోమవారం రాత్రి మరణించారు. వారి మృతదేహాలకు దగ్గరుండి వర్ధన్న పేట ఎమ్మెల్యే నాగ రాజు ఎంజీఎం హాస్పిటల్ లో పోస్ట్ మార్టం చేయిం చారు. మృత దేహాలకు పూలమాల వేశారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియ జేసి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ఓదార్చారు. జిల్లా కాంగ్రెస్ రైతు సంఘం అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు



# సేవా తత్పరుడు.. ప్రతాపగిరి ప్రసాద్...

హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ : వృత్తినే దైవంగా భావిస్తూ అంకితభావంతో పని చేస్తూ అప్తాల్మిక్ అధికారిగా గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ అందత్వ నివారణకు అవిరాల కృషి చేస్తూనే సామాజిక సేవా కార్యక్రమాలను సైతం నిర్వహిస్తూ అందరిచే అభినందనలు అందుకుంటున్న వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో అప్తాల్మిక్ అధికారిగా సేవలందిస్తున్న ప్రతాపగిరి ప్రసాద్ పై సూర్య దిన పత్రిక ప్రత్యేక కథనం....





### ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరాల నిర్వహణ...

28ఏళ్లఉద్యోగసర్వీసులో 274 ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరాలను ఏర్పాటు చేసిన ప్రసాద్ 17,125 మందికి ఆపరేషన్లు చేయించారు. పాఠశాల విద్యార్థులకు సైతం



కంటి పరీక్షలు నిర్వహించి 10, 115 మంది దృష్టిలోపం ఉన్న విద్యార్థులను గుర్తించి ఉచితంగా కళ్ళ జోళ్లను అందించారు.నేత్రదాన ఆవశ్యకతను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తూ 101 మంది నేత్రాలను సేకరించి 202 మందికి అంధుల జీవితంలో వెలుగులు నింపారు ప్రసాద్. తన మరణించిన అనంతరం కూడా పదిమందికి సహాయకారిగా మారాలని ఉద్దేశంతో శరీర దానం చేస్తూ కాకతీయ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ కు శరీర దానం చేస్తున్నట్లు అంగీకర పత్రం అందించారు.

### జీతం డబ్బులు వెచ్చించి అనేక సామాజిక కార్యక్రమాలు...

తనకు వచ్చే జీతం నుండి కొంత డబ్బులు వెచ్చించి అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు అనేకమందికి ఆర్థిక సాయం అందించి పేదల





జీవితాలలో వెలు గులు నింపారు ప్రసాద్.ముఖ్యంగా 1999 సంవత్సరంలో కార్గిల్ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన అమర జవాన్ల కుటుంబాల సహాయార్థం తన నెల వేతనం 5665 రూపాయలను ఆనాటి కలెక్టర్ కు అందించడంతో పాటు 2003లో పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకానికి తన నెల జీతం మొత్తం 7825 రూపాయలు విరాళంగా కలెక్టర్ అందించి తన ఉదారతను చాటుకున్నారు.2020లో కరోనా సమయంలో ఆనాటి ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు పిలుపు మేరకు కోవిడ్ 19 వ్యాధిగ్రస్తుల అవసర నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి 25వేల రూపాయలు అందించారు.కరోనా కష్టకాలంలో తిండి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వలస కూలీలకు భోజన సదుపాయం కల్పించడంతో పాటు 200 నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించి తన దయ గుణాన్ని చూపెట్టారు ప్రసాద్. అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబాలకు సహాయం చేయడంతో పాటు మృత్యువాతపడిన పేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందించి అధైర్య పడకండి అండగా ఉంటానని భరోసా కల్పించారు.

### ప్రసాద్ సేవలను గుర్తించి వరించిన అవార్డులు...

కంటి వెలుగు కార్యక్రమంలో ఉత్తమ ఆప్తాలమిక్ ఆఫీసర్ జిల్లా అవార్డు వరంగల్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది.తన వృత్తి ధర్మాన్ని 100 శాతం కొనసాగిస్తూనే సొంత జీతంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రసాద్ ను గుర్తించి అవార్డులు వరించాయి. వృత్తి ధర్మాన్ని సామాజిక సేవను రెండు కండ్లుగా భావించే ప్రసాద్ 1995 నుండి 2023 వరకు వరంగల్, ములుగు, భూపాలపల్లి, సిద్దిపేట, ఖమ్మం జిల్లాల్లో పనిచేసి ఉత్తమ అధికారిగా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డులను ఆయన అందుకున్నారు. ఎన్ని అవార్డులు వచ్చినా ఎన్ని రివార్డులు వచ్చినా పొంగిపోకుండా పదిమందికి ఉపయోగపడడమే తన జీవిత లక్ష్యం అంటూ సామాజిక సేవా కార్యక్రమాలలో సాగిపోతున్నారు ప్రతాపగిరి ప్రసాద్.

**వృత్తి ధర్మం సామాజిక సేవా రెండు కండ్లుగా ముందుకు...**

**అప్తాల్మిక్ అధికారిగా ప్రతాపగిరి ప్రసాద్ విశిష్ట సేవలు**

**101 మంది నేత్రాలను సేకరణ.....**

**28 ఏండ్ల సర్వీస్‌లో... 21 అవార్డులు**

**274 మెగా ఉచిత నేత్ర వైద్య శిబిరాలు**

**ఆపదలో ఉన్న ఎంతో మందికి సొంత జీతం నుండి సహాయం...**

# ఎల్లమ్మ జమదగ్నికి హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ధర్మసాగర్ మార్చ్ 5 (సూర్య న్యూస్) మండలంలోని జానకిపురం గ్రామంలో ఎల్లమ్మ బోనాలకు హాజరైన మాజీ ఉపముఖ్యమంత్రివర్యులు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిజానకిపురం గ్రామస్థులందరూ కలిసి అమ్మవారికి బోనాల పండగను వైభవంగా నిర్వహించారు.పూజారులు ఎమ్మెల్యే కి డోలు వాయిద్యాలతో స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే అక్కడికి వచ్చిన భక్తుల తో కాసేపు అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు .ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువకులు, ప్రజాప్రతినిధులు మహిళలు పాల్గొన్నారు.






### ఆర్ బిఐ వ్యాసం నినాదాల పోటీలో

# ఉప్పరపల్లి విద్యార్థుల ప్రతిభ

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా రిజర్వు బ్యాంకు అఫ్ ఇండియా (ఆర్ బి ఐ) నిర్వహించిన క్విజ్, నినాదాల పోటీలలో మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వరంగల్ జిల్లా స్థాయి విజేతలుగా నిలిచి రూ. 2వేల చొప్పున బహుమతిని, ప్రశంసా పత్రాలను అందుకోనున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు టి.జయ తెలిపారు.గతవారం ఆన్ లైన్ లో వరంగల్ జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల విజేతలను ఆర్ బి ఐ అధికారి, వరంగల్ జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ హవేలీ రాజు ప్రకటించినట్లు తెలిపారు.వ్యాసం, నినాదాలు, పోస్టర్ మూడు విభాగాలలో జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించగా రెండు విభాగాలలో ఉప్పరపల్లి విద్యార్థులు విజేతలుగా నిలవడం అభినందనీయమన్నారు.రాత్రికి రాత్రే నేను మిలియనీరుగా మారుతే ఆ డబ్బును ఎలా ఉపయోగిస్తాను? అనే అంశం పై ఎనిమిదో తరగతి విద్యార్థి ఆర్.కీర్తన జిల్లాస్థాయి విజేతగా నిలిచి రూ.2వేల నగదు బహుమతి అందుకో నుందని, ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ కొండి మాధవి గైడ్ టీచర్ గా వ్యవహరించిందన్నారు.సేవింగ్ అండ్ పవర్ ఆఫ్ కాంపౌండింగ్ అనే అంశం పై నిర్వహించిన నినాదాల పోటీలలో వెలిదె ఆకాష్ విజేతగా నిలిచి రూ.2వేల నగదు బహుమతి అందుకోనున్నాడని, తెలుగు స్కూల్ అసిస్టెంట్ వేముల మమత గైడ్ టీచర్ గా వ్యవహరించిందన్నారు. విద్యార్థులు కీర్తన, ఆకాష్, గైడ్ టీచర్లు మాధవి, మమతలను ప్రధానోపాధ్యాయురాలు జయ తో పాటు ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోష్ కుమార్, బాలాజీ రావు, ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి, సుందర్, మురళి, రవీందర్, మోహన్ రావు, కృష్ణ, రమేష్, జూనియర్ అసిస్టెంట్ జాహెద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర తదితరులు అభినందించారు.

# చదువుకు పేదరికం అడ్డు కాదు



### అనుబోస్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్స్ ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, సర్టిపికెట్ ఫైల్స్‌ల పంపిణి

కొత్తగూడ, మార్చి 05 (మేజర్ న్యూస్ ( సూర్య): చదువుకు పేదరికం అడ్డు కాదు అని అసిస్టెంట్ ప్రొఫెసర్ నునవత్ రాజు నాయక్అన్నారు.మంగళవారం అనుబోస్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్స్ భద్రాద్రి కొత్తగూడెం పాల్వంచ వారి ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, సర్టిపికెట్ ఫైల్స్ లను అసిస్టెంట్ ప్రొఫెసర్ నునవత్ రాజు నాయక్ చేతుల మీదగా పంపిణి చేసి ఇంటర్ తర్వాత ఏం చదువాలి, ఎలా చదువాలి, ఏ కాలేజీలో చేరాలి, ఏ కోర్సుల్లో చేరాలనే విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వాహించి ఈ సందర్భంగా నునవత్ రాజు నాయక్ మాట్లాడుతూ..... మా కళాశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థులు నేడు దేశ, వీదేశాల్లో, శాస్త్ర సాంకేతిక సంస్థల్లో ఉన్నత హోదాల్లో ఉన్నారు. విద్యార్థులు ఇంటర్ తర్వాత ఉత్తమ విద్యా సంస్థను ఎంపిక చేసుకోవాలని. క్వాలిటీ ఎడ్యుకేషన్ ఇచ్చే సంస్థలకు ప్రాధాన్యమిచ్చి ఉజ్వల భవిష్యత్కు బాటలు వేసుకోవాలి. దాంతో జీవితంలో ఉన్నత శిఖరాలు చేరవచ్చు అన్నారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయురాలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మోడీ రైతు వ్యతిరేక విధానాలను ప్రతిఘటించండి




### రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు పిలుపు

గోవిందరావుపేట, మార్చ్ 5 (మేజర్ న్యూస్ సూర్య): కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక మీద విధానాలను ప్రకటించాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్ రావు పిలుపునిచ్చారు. గోవిందరావుపేట మండలం పసరలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం గుండు రామస్వామి అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి ముందు ఇటీవల రైతు పోరాటంలో మరణించిన చరణ్ సింగ్, గుండెపోటుతో మరణించిన ఐదుగురికి సమావేశం సంతాపం తెలిపింది. అనంతరం జరిగిన సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ దేశంలో గత సంవత్సరం కింద కేంద్ర ప్రభుత్వం తెచ్చిన మూడు చట్టాలకు వ్యతిరేకంగా రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేసి 750 మంది రైతులు మరణించారని, ఆ సందర్భంలో ప్రధాని మోడీ రైతులకు క్షమాపణ చెప్పి మీ డిమాండ్లు నెరవేరుస్తానని రైతులకు పార్లమెంట్లో మద్దతు ధర చట్టం తెస్తానని హామీ ఇచ్చి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా రైతులు పెద్ద ఎత్తున చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టారని ఆ సందర్భంగా రైతులను ఢిల్లీకి చేరకుండా భారీ ఎత్తున బలగాలని మోహరించి ఇనుపకంచెలు వేసి రోడ్లపై మేకులు నాటి రైతులపై నీటి ఫిరంగులు, రబ్బర్ బుల్లెట్లతో ప్రతిఘటిస్తూ రైతులపై యుద్ధం చేస్తున్నారని పేర్కొన్నారు. స్వామి నాదన్ కమిషన్ సిఫారసు ప్రకారం రైతులకు మధ్యతర చట్టం తేవాలని రైతులపై నిర్బంధం ఆపాలని, పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా జిల్లాలో ప్రధానంగా గోదావరి ములుగు జిల్లా మధ్య నుండి పోతున్న జిల్లా మొత్తం రైతులు సాగు నీటి సమస్య ఎదుర్కొంటున్నారని ప్రభుత్వ వెంటనే జిల్లావ్యాప్తంగా గోదావరి నిలిచి రైతుల ఆదుకోవాలని, లక్నవరం చెరువుకు వెంటనే గోదావరి నీళ్ల మళ్లించాలని, వాజేడు లోని మోడికుంట, గుండ్ల వాగు ప్రాజెక్టులు సత్వరమే నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎండి గఫూర్ పాష, సామ చంద్రారెడ్డి, తీగల ఆదిరెడ్డి, కాపకోటేశ్వరరావు, వడకాపురం సారయ్య, తోలే ముత్తయ్య, మంచాల రామారావు, సురేష్, ఓకే నాగేశ్వరరావు, కడరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

### నెహ్రూ యువ కేంద్రీయ వరంగల్ డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ చింతల అన్వేష్



ఇనుగుర్తి మార్చి 5 మేజర్ న్యూస్( సూర్య): నెహ్రూ యువ కేంద్రీయ వరంగల్ డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ చింతల అనేవేష్ ఆదేశాల మేరకు ఇనుగుర్తి మండలంలోని జెడ్పిహెచ్ఎస్ హై స్కూల్ విద్యార్థులతో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ స్కూల్ పిఈటి రాజేందర్, నెహ్రూ యువ కేంద్రీయ వాలంటరీ జాటోత్ వినోద్ నిర్వహించడం జరిగింది. బ్లాక్ లెవెల్ స్థాయి నుంచి ఆటల పోటీలు కబడ్డీ, రన్నింగ్, వాలీబాల్ తదితర ఆటల పోటీలలో తమ ప్రతిభను చూపి చదువుతోపాటు క్రీడలో కూడా విద్యార్థులు చురుకుగా రాణించాలని బాగా ఆడి జిల్లా స్థాయి మరియు జాతీయస్థాయిలో ఆడి దేశానికి మంచి పేరు తీసుకురావాలని, చదువుతోపాటు క్రీడను కూడా ప్రతిరోజు అలవాటు పరుచుకోవాలని, క్రీడా ద్వారా మంచి ఆరోగ్యము, ఆరోజు అంతా ఉల్లాసంగా ఉంటుందని పిఈటి రాజేందర్ విద్యార్థిని, విద్యార్థులకు చెప్పారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఇచ్చారు, ఈ కార్యక్రమంలో భాగంగా స్కూల్ హెడ్ మాస్టర్ రూప రాణి, పిఈటి రాజేందర్, మౌంటర్ యశ్వంత్, రమేష్ ,నెహ్రూ యువ కేంద్రం నేషనల్ వాలంటరీ జాటోత్ వినోద్,తరుణ్, సుమన్,మరియు విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## శ్రీ కంటామహేశ్వర స్వామి పండగకి హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



పెద్ద వంగర (మార్చి 5) సూర్య మేజర్ న్యూస్: చిన్నవంగర గ్రామం లో శ్రీ కంటామహేశ్వర స్వామి పండగకి హాజరైన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలిపారు ప్రజలందరూ దేవుడి ఆశీస్సులతోనే సుఖ సంతోషాలతో మంచి ఉండాలని కోరుకున్నారు పాలకుర్తి నియోజకవర్గం లో ప్రతి ఒక్క కార్యకర్తకు కంటికి రెప్పల కాపాడుకుంటానని మీ వెంట ఉంటానని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో మాజీ దేవస్థానం చైర్మన్ వెనుక దాసుల రామచంద్రయ్య శర్మ గారు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీను నాయకులు శ్రీరాం సంజయ్ శ్రీను టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐలయ్య పాల్గొన్నారు

## ఏటూరునాగారం ఐటీడీఏ పివోగా బాధ్యతలు స్వీకరించిన చిత్రామిశ్రాను కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు



ఏటూరునాగారం మార్చి 5 మేజర్ న్యూస్ సూర్య: జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాలమేరకు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నియోజకవర్గ కోర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న సూచనలమేరకు మండల అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో మంగళవారం రోజున నూతనంగా ఏటూరునాగారం ఐటీడీఏ పీవో గా భాద్యతలు స్వీకరించిన చిత్రామిశ్రా గారిని ఐటీడీఏ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వెనుకబడిన ఏజెన్సీ ప్రాంత గిరిజనుల సమస్యల పరిష్కారం, పేదల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా కృషి చెయ్యాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు పి.వో చిత్రామిశ్రా అధికారితో మాట్లాడుతూ కోరుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, టౌన్ అధ్యక్షులు ఎండీ సులేమాన్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నయీమ్ కుటుంబానికి నిత్యావసర సరుకుల అందజేసిన శంతన్ రామరాజు



మహబూబాబాద్ టౌన్ ,మార్చి05, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ. వార్డు ఎన్జీఓస్ కాలనీలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన నయీమ్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు మంగళవారం నాడు యాభై కేజీల బియ్యాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న నయీమ్ కుటుంబానికి తన సహాయసహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. సాటి మనిషి కష్టాల్లో ఉన్నపుడు ఆదుకోవడమే మానవ జన్మకు సార్థకత అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు జహీరుద్దీన్, అలీం, జియోఎద్దీన్, కరాటే ఖాజా, ఓబీసీ స్టేట్ కోఆర్డినేటర్ పింగ్రాల రాందాస్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొమ్మరాజు కుమారస్వామి శిరిపురం వీరన్నతో పాటు నయీమ్ కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్



**చిలువేరు సమ్మయ్య గౌడ్**

**సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉప్పరపల్లి, కాట్రపల్లి,ఇంటికన్నె గ్రామాలలో 10వ,తరగతి విద్యార్థులకు ప్యాడ్స్, రాత కిట్టు పంపిణీ**

కేసముద్రం, మార్చి 5, మేజర్ న్యూస్ (సూర్య): చదువుకు పేద,ధనిక అనే తారతమ్యాలు లేవని మంచి మేధా సంపత్తితో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని అప్పుడే తను చేరుకోవాలనుకున్న గమ్యాన్ని చేరవచ్చని సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ,గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ అన్నారు.కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి, కాట్రపల్లి, ఇంటికన్నె పాఠశాలల్లో ప్రధానోపాధ్యా యుల అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్యగౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిలువేరు సమ్మయ్యగౌడ్ మాట్లాడుతూ..విద్యార్థులు తమ లక్ష్యాన్ని ఎంచుకొని సాధన కోసం అహర్నిశలు శ్రమించాలని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించి చదువు చెప్పిన గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలను తీసుకురావాలని అన్నారు. విద్యార్థులను ప్రోత్సహించడానికి సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని,పేదరికంలో ఉన్నటువంటి ఏ విద్యార్థి అయినా మా ఫౌండేషన్ ను సంప్రదించినట్లయితే వారి యొక్క బంగారు భవిష్యత్తుకు ఆర్థిక సహాయం చేస్తూ వారికి చేదోడు వాదోడుగా ఉంటుందని సమ్మయ్య గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యా యులు దాసరి వీరభద్రం, విజయ సుశీల, ఉపాధ్యాయు రాలు సుజాత మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణ తో ఉన్నపుడే వారి జీవితంలో అన్ని రంగాలలో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని అన్నారు.సమ్మయ్య గౌడ్ విద్యార్థులకు చేస్తున్న సేవలు మరువలేనివని అన్నారు. సమ్మి గౌడ్ చేస్తున్న సేవలను అభినందించారు.మండల కేంద్రంలో సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకే కాక ప్రతి గ్రామంలో తను అందజేస్తున్న సహాయం చెప్పుకోలేనిదని,ఎక్కడైనా సరే ఆపద ఉంది అని తెలిస్తే చాలు ఎదురు చూడకుండానే సహాయాన్ని అందజేసే గుణం ఉన్న ఉన్నతమైన వ్యక్తి సమ్మయ్య గౌడ్ అని అన్నారు.అనంతరం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్,రాత పరీక్షకు సంబంధించిన సామగ్రి కిట్టులను, ప్రధానోపాధ్యా యులు,ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో సమ్మిగౌడ్ ఫౌండేషన్ తరపున పదవ తరగతి విద్యార్థులకు అందజేశా రు.ఈ కార్యక్రమంలో బండారు వేణు గౌడ్, విద్యా కమిటీ చైర్మన్ తండా శ్రీనివాస్ గౌడ్,పలుస వెంకన్న, పబ్బతి సారంగం, కంది రవి,అడప రమేష్, ఎటు రోజు పరిపూర్ణాచారి, కోమాకుల వెంకన్న, పెదగాని వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జల్లే యాకాంబరం,మాజీ ఉపసర్పంచ్ పుల్ల శ్రీనివాస్ యాదవ్,చీకటి ప్రశాంత్, పుట్ట ప్రభాకర్ గౌడ్,సురేష్ గౌడ్, ఉపేందర్,శ్రీను, రాజేందర్,మొగిలి, వెంకన్న శ్రీనివాస్ అవినాష్, మహేష్,కోతి బాల జగన్ గౌడ్, గుంజ మల్లేష్, గంధసిరి మల్లేష్,గంధసిరి వెంకటేష్,దొమ్మాటి శ్రవణ్, నల్ల మాస సందీప్, వర్ధిల్లి రంజిత్, ఉపాధ్యాయులు యాకాంబరం,కోటేశ్వర్లు, రవీందర్,కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**ఎన్నికల హామీలను అమలు పరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి**

కేసముద్రం,మార్చి 5, మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో భాగంగా 200 యూనిట్ల లోపు విద్యుత్తు వినియోగం చేసిన పేదలకు ఉచిత విద్యుత్ అందిస్తానని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన రెండు నెలల లోపే అన్న మాట ప్రకారం ఉచిత విద్యుత్తును గృహ జ్యోతి పథకం కింద ఇచ్చేటువంటి కార్యక్రమాన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి మంగళవారం ఎస్సీ కాలనీలో పర్యవేక్షించి జీరో విద్యుత్ బిల్లులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల కోసం పనిచేసే పార్టీ అని, అధికారం చేపట్టిన రెండు నెలల లోపే మహిళలకు ఉచిత బస్సు,రూ.10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ పథకాన్ని పెంచడం,రూ. 500 లకు గ్యాస్ సిలిండర్ ఇవ్వడం, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ ఇచ్చే పథకాలను ప్రారంభించిందని, నిరుపేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అన్నారు.త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లను సైతం ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఖచ్చితంగా ఆరు గ్యారెంటీలను అమలు చేసి పేద ప్రజలందరికీ పార్టీలకతీతంగా పథకాలను చేరే విధంగా కృషి చేస్తానని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ ప్రతి సమావేశంలో చెబుతున్నారని మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 100 పథకాలు ప్రవేశపెట్టి ఒక పథకాన్ని కూడా పేదలకు అందించే విధంగా చేయకుండా కేవలం గులాబీ కండువా వేసుకున్న కార్యకర్తలకే పథకాలు ఇవ్వడం జరిగిందని, నేడు కాంగ్రెస్ పార్టీ పేదల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు నడుస్తుందని, మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ నాయకత్వంలో రాబోయే ఐదు సంవత్సరాలలో అభివృద్ధి పదంలో ముందుకు నడుస్తూ ప్రతి పేదవానికి న్యాయం జరిగే విధంగా, పథకాలు అందే విధంగా కృషి చేయడం జరుగుతుందని డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ అంబటి లక్ష్మి, దామర కొండ ప్రవీణ్ కుమార్, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, లింగాల నేతాజీ, సామ సుధాకర్ రెడ్డి, జన్ను కట్టయ్య, ఇనుముల కర్ణాకర్, జన్ను శ్రీనివాస్, కుక్కమూడి సురేష్, మడుపు శ్రీనివాస్,ఎర్రం శెట్టి అశోక్, భోగం రమ, అల్లరి ఎల్లయ్య, కొనకటి మహేందర్, కొడారి నాగేంద్రబాబు పాల్గొన్నారు.



# ప్రజా పాలన సేవ కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## విద్యార్థులు కష్టపడి చదివి లక్ష్యాన్ని చేదించాలి

## పాలకుర్తి ఎమ్మెల్యే హనుమాన్ల యశస్విని రెడ్డి

రాయపర్తి మార్చి 5 (మేజర్ న్యూస్ సూర్య): ప్రజల యొక్క సమస్యల సత్వరపరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేసిందని ఈ సేవా కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పాలకుర్తి ఎమ్మెల్యే హనుమాన్ల యశస్విని రెడ్డి కోరారు మంగళవారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ప్రజా పాలన సేవ కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు మండల కేంద్రంలోని ప్రజా పాలన సేవ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు దరఖాసుదారులు తమ యొక్క సమస్యను ఈ సేవా కేంద్రాలలో అప్లికేషన్ ఇచ్చిన వెంటనే అధికారులు ఆన్లైన్ చేసి సమస్య





యొక్క పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలన్నారు రాష్ట్రంలో ప్రతి పేద బడుగు బలహీన వర్గాల కోసం వారి యొక్క అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ పనిచేస్తూనే ఉంటుందన్నారు ప్రజలు అధైర్య పడకూడదని అందరికీ అందుబాటులో ఉండి మీ యొక్క సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినట్టుగా నాలుగు గ్యారెంటీ పథకాలను అమలుపరిచిందని మిగతా పథకాలను కూడా అమలుపరిచేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తుందన్నారు మండలంలోని పేరుకుపోయిన సమస్యల పట్ల అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి అన్నారు అందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు



విద్యార్థులు కష్టపడి చదివి లక్ష్యాన్ని చేదించాలి

విద్యార్థులు కష్టపడి చదివి తమ యొక్క లక్ష్యాన్ని చేదించాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి విద్యార్థులను కోరారు మండలంలోని తిరుమలాయపల్లి గ్రామంలోని కస్తూరిబా గాంధీ ఆశ్రమపాఠశాలలోని తెలంగాణ డెవలప్మెంట్ ఫోరమ్స్ అసోసియేషన్ వారి సహకారంతో మంగళవారం విద్యార్థులకు ల్యాప్ టాప్ లు ఆటవస్తులను ఇతర సామాగ్రిని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి విద్యార్థులకు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదవాలన్నారు మీ యొక్క గురువులు చెప్పిన విద్యాబుద్ధులను మీ తల్లిదండ్రులు నేర్పిన సాంప్రదాయాలను గౌరవించి వాటికి అనుగుణంగా నడుచుకోవాలన్నారు చదువుకుంటే ఏదైనా సాధించగలమని చాలా మంది మేధావులు నిరూపించారన్నారు వారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ముందుకు సాగి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె ఆకాంక్షించారు అనంతరం గ్రామంలో ఉన్న లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని సందర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ పూజారులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆమె అత్తగారు ఝాన్సీ రెడ్డిలకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆశీర్వాచనలు అందజేసి తీర్థ ప్రసాదలను అందజేశారు ఈ కార్యక్రమాలలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో కిషన్ ఏవో వీరభద్రం ఎంపీ ఓ రామ్మోహన్ నాయకులు హామ్య నాయక్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి కృష్ణారెడ్డి ప్రభాకర్ మహేందర్ వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ గూటికి కార్పొరేటర్లు



వరంగల్ టౌన్, మార్చి 05, మేజర్ న్యూస్: గ్రేటర్ వరంగల్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు కారు దిగి కాంగ్రెస్ పార్టీలో మంగళవారం చేరారు. కొండా దంపతుల సమక్షంలో వీరంతా కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు లు వీరికి స్వాగతం పలికారు . కాగా బీఆర్ఎస్ నాయ కులు కాంగ్రెస్ పార్టీ లో చేరిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. కారు దిగి కాంగ్రెస్ గూటికి వెళ్లిన వారిలో 12వ డివిజన్ కార్పొరేటర్ కావటి కవిత, 18వ డివిజన్ కార్పొరేటర్ వస్కుల బాబు, 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని భాస్కర్, 21వ డివిజన్ కార్పొరేటర్ పుర్కాన్, 22 వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమార్, 24వ డివిజన్ కార్పొరేటర్ ఆకుతోట తేజస్విని శిరిష్, 27 వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్, 33వ డివిజన్ కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ, 38 వ డివిజన్ కార్పొరేటర్ బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ , మాజీ కార్పొరేటర్లు జారతి, రమేష్, నాగపురి కల్పన , సంజ య్, మేడిది రజిత మధుసూదన్, రామా బాబురావు తో పాటు 13 మంది డివిజన్ల బీఆర్ఎస్ అధ్యక్షులు ఉన్నారు.

# గంటాను కలిసిన బిజెపి నాయకులు



ఖానాపూర్ , మార్చి 05, సూర్య న్యూస్: ఖానాపూర్ మండలనికి చెందిన బిజెపి అధ్యక్షులు , మండలం నాయకులు భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవి కుమార్ ని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసిన ఖానాపూర్ మండల పార్టీ పరిస్థితిపై సమగ్రంగా వివరించడం జరిగినది. అలాగే భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ ,నర్సంపేట నియోజక వర్గ చేరికల కమిటీ ఇన్చార్జి డా గోగుల రానా ప్రతాప్ రెడ్డితో మర్యాద పూర్వకంగా కలిసి, ధన్యవాదాలు తెలియజేసిన నర్సంపేట నియోజక వర్గ నూతనంగా ఎన్నికైన వివిధ మండల అధ్యక్షులు ఈ కార్య క్రమంలో పాల్గొన్న పట్టణ అధ్యక్షులు శీలంరాంబాబు ,ఖానాపూర్ మండల అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ ,నల్లబెల్లీ మండల అధ్యక్షులు బొద్ది రెడ్డి ప్రతాప్ రెడ్డి ,నెక్కొండ మండల అధ్యక్షులు సొంటి రెడ్డి వేణుగోపాల్ రెడ్డి ,దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్ ,నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి , ఫ్లోర్ లీడర్ మినుము ల రాజు ,కౌన్సిలర్ బానొట్ వీరన్న ,జుర్రు రాజు ,సీనియర్ నాయకులు గుడిపుడి రాధా కృష్ణ , వనపర్తి మల్లన్న తదితరులు పాల్గొన్నారు.



# నూతన సిఐని కలిసి శుభాకాంక్షలు తెలిపిన షాప్ యజమానులు

ఖానాపూర్ , మార్చి 05, సూర్య న్యూస్: ఖానాపూర్ మండలంలోని మండలానికి చెందిన బ్రాంది షాప్స్ యజమానులు నూతనంగా దుగ్గొండి సిఐగా బాధ్యతలు స్వీకరించిన సీఐ రాజు గోపాల్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే ఖానాపూర్ మండలానికి నూతనంగా వచ్చిన ఎస్ఐ రఘుపతి కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్యాల మధుకర్ బొంత శ్రీనివాస్ మాందారపు సాంబయ్య కొండ్ల మోహన్ లు పాల్గొని శాలువాతో ఘనంగా సన్మానించారు.



# త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల స్కీం




మరిపెడ,మార్చి 05,మేజర్ న్యూస్(సూర్య):బీఆర్ఎస్ పాలనలో పథకాలు గాడి తప్పాయని, ప్రజలు కోరుకుని వచ్చిన మార్పులోని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పింది చెప్పినట్లుగా తూచ తప్పకుండా చేస్తుందని రెవెన్యూ, గృహ, ఐఅండ్ పీఆర్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన మూడు నెలల్లో 4పథకాలు ప్రజలకు అందించామని,త్వరలోనే ప్రజలకు మరో పథకాన్నిఅందించబోతున్నామని ఆయన అన్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డా. రాంచంద్రునాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల నియోజకవర్గస్థాయి సమావేశానికి మానుకోట ఎమ్మెల్యే మురళినాయక్, కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్ లతో కలిసి హజరయ్యారు.తొలుత ఆయనకు కార్యకర్తలు రథంపై ఘన స్వాగతం పలుకగా కాంగ్రెస్ మండల నాయకులు పాశం నరేష్ రెడ్డి,నల్లు శ్రీకాంత్ రెడ్డి గజమాలతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని సత్కరించారు. అనంతరం మంత్రి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల ప్రజలు మోసపోయి గోస పడ్డారని గుర్తు చేశారు. అసెంబ్లీ కి రావడానికి కాలు సహకారం అందించలేదంటూ తప్పించుకున్న కేసీఆర్ కు నల్లగొండ సభకు వెళ్లేందుకు మాత్రం ఆరోగ్యం సహకరించిందా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 48 గంటల్లో ఎన్నికల్లో ఇచ్చిన హామీల లో భాగంగా రెండు గ్యారెంటీలను పేదలు, అర్హులకు అందజేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పేదవారికి ఇచ్చిన హామీలను అమలు పరుస్తుందన్నారు. ఈ నెల నుంచి ప్రతి పేదవాడికి 200 యూనిట్ల ఇంటికి ఉచిత విద్యుత్ ను అందిస్తున్నామని, ఒకవేళ లబ్ధిదారుల లిస్ట్ లో మీ పేరు లేనట్టయితే స్థానిక మండల అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిశీలించి తిరిగి పెట్టిస్తామన్నారు. అయితే గత పాలకుల మాదిరి ఇండ్లు ఇస్తామని చెప్పి సరిగ్గా ఎన్నికలకు రెండు రోజుల ముందు దుకాణం బంద్ చేసుకునే ప్రభుత్వం కాదని, ఇందిరమ్మ పాలనలో ప్రతి పేదవారి సొంతింటి కల సాకారం అవుతుందన్నారు. ఈ నెల 11 వ తేదీన భద్రాచలం లో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించి, ప్రతి నియోజక వర్గంలో 3500 ఇండ్ల ను ఇస్తామన్నారు. రాంచంద్రునాయక్ ను గెలిపించిన మెజార్టీ కన్నా అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే అనుకున్నదానికన్నా ఎక్కువ ఇండ్లను మంజూరు చేస్తానని, డోర్నకల్ ప్రజలపై మంత్రి వరాల జల్లు కురిపించారు. ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రూపాయల రుణ మాఫీ చేస్తామన్నారు. గత పాలకులు నోటిఫికేషన్లకే పరిమితమయ్యారని, మన ప్రభుత్వంలో ఇప్పటికీ 30 వేల ఉద్యోగాల భర్తీ చేసుకున్నామన్నారు. గత పాలకు టీఎస్ పీఎస్ లో అవినీతి అధికారులకు తావిచ్చి నిరుద్యోగుల భవితను ఆగం చేశారని, మన ప్రభుత్వంలో అనుకున్న స్థాయిలో ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. అంతే కాకుండా రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ప్రకటించని డీఎస్సీని కాంగ్రెస్ హయాంలో మెగా డీఎస్సీగా 11వేల ఉద్యోగాలతో నోటిఫికేషన్ విడుదల చేయనునున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ యువతకు పెద్దపీట వేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దీవెనల తో ఏర్పడిన ప్రభుత్వమని, డొనేషన్ ల తో వచ్చిన ప్రభుత్వం కాదనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని ప్రతిపక్షానికి చురకలంటించారు. ఈ ప్రభుత్వం ప్రజలదని దీనిని ఎవ్వరు ఏమి చేయలేరన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించి రాహుల్ గాంధీ నీ ప్రధాన మంత్రిని చేయాలన్నారు.

### కార్యకర్తలకు అండాగా ఉంటా: ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

పదేళ్ల కష్టంలో అండగా నిలిచిన ప్రతి కార్యకర్తలకు, నాయకుడికి అండగా ఉంటానని, బలమైన నాయకులు వస్తే స్వాగతించాలని ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ అన్నారు. మంత్రి సీనన్న క్షుణ్ణంగా ఆలోచించే పెద్ద మనసున్న నాయకులని, ఏది చేసినా నియోజకవర్గ శ్రేయస్సు కోసం



చేస్తారన్నారు. గ్రామాల్లో కార్యకర్తలు బలమైన వారిని గుర్తించి సెకండ్ క్యాడర్ వారిని తీసుకుని పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో బలమైన శక్తిగా ఎదగాలంటే గ్రామీణ స్థాయిలో మద్దతు కూడగట్టుకోవాలన్నారు. ఎంపీ ఎన్నికల్లో టికెట్ ఎవ్వరికి వచ్చినా భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అందరికీ అండగా తానుంటానని, తనకు అండగా శీనన్న ఉంటారన్నారు. మీ సమస్యలు తీర్చేందుకు నేనెలా ఉన్నానో.. అలాగే గ్రామాల్లో ప్రతి సమస్య పరిష్కారానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు వెన్నెం శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ వైరా నాయకురాలు విజయబాయి, జిల్లా మహిళా అధ్యక్షురాలు నూనావత్ రాధాబాయి, మరిపెడ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు నూకల శ్రీరంగా రెడ్డి, ఒంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, గంధసిరి అంబరీష, కాలం రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ అప్సర్, మునిసిపాలిటీ మైనార్టీ అధ్యక్షుడు షేక్ అజీజ్, మైనార్టీ జిల్లా నాయకులు షేక్ అఫ్జల్, సీనియర్ నాయకులు గుగులోత్ నాన్యా నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శులు గుగులోత్ రవి, పెద్దబోయిన ఐలమల్లు, బీసీ మండల నాయకుడు బోర గంగయ్య, మునిసిపాలిటీ ఎస్సీ సెల్ నాయకుడు రవికాంత్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు అజ్మీర శ్రీను, డోర్నకల్ యువజన నాయకులు గుగులోత్ శ్రీను నాయక్, నాయకులు దస్రు నాయక్, వాంకుడోత్ రవి, బానోత్ వెంకన్న, బానోత్ నరేష్(డీజే), రవీందర్, దేవరశెట్టి కృష్ణమూర్తి, కుడితి వెంకట్ రెడ్డి, ముదిరెడ్డి లక్ష్మారెడ్డి, షేక్ సల్మాన్, బంక ప్రమోద్, ముదిరెడ్డి పవన్ రెడ్డి, షేక్ యాకుబ్ పాషా, సుంకరి అశోక్, సుంకరి సోమన్న, బాషిపంగు ఇద్దయ్య, ఎడెల్లి పరశురాములు, బయ్య బిక్షం, గంధసిరి కృష్ణమూర్తి, గంధసిరి శ్రీను, గంధసిరి భిక్షపతి, గుండగాని వెంకన్న, గంధసిరి లక్ష్మియ్య, గంధసిరి వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన సేవా కేంద్రాల ద్వారా
# గ్యారెంటీ పథకాల డాక్యుమెంట్ సేకరణ




**విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం రిజ్వీ**

**క్షేత్రస్థాయి సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలి**

**జిల్లా కలెక్టర్ లతో రివ్యూ నిర్వహించిన విద్యుత్ శాఖ కార్యదర్శి**

మహబూబాబాద్ ప్రతినిధి, మార్చి5,మేజర్ న్యూస్ (సూర్య): ప్రజా పాలన సేవ కేంద్రాల ద్వారా గ్యారెంటీ పథకాల లబ్ధిదారుల ఎంపిక కొరకు అవసరమైన డాక్యుమెంట్లు సేకరించి ప్రజాపాలన సాఫ్ట్ వేర్ లో నమోదు చేయాలని విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం రిజ్వీ సంబంధిత అధికారులను ఆదేశించారు.హైదరాబాద్ నుండి విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం రిజ్వీ రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటు,సాఫ్ట్ వేర్ లో వివరాల నమోదు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం రిజ్వీ మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారునికి గ్యారెంటీ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని,ప్రతి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో, అదేవిధంగా మున్సిపాలిటీలలో అవసరమైన మేర ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమం కింద క్షేత్రస్థాయి నుంచి స్వీకరించిన దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేశామని,తెల్ల రేషన్ కార్డు వివరాలు,ఆధార్ కార్డు వివరాలు, గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్ మీటర్ నెంబర్ వివరాలు లింక్ ఉన్న దరఖాస్తుదారులకు ఇప్పటికే ప్రభుత్వం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. గృహ జ్యోతి కింద ఎంపికైన లబ్ధిదారులకు జీరో బిల్లులు పంపిణీ చేస్తున్నామని, ప్రజా పాలన దరఖాస్తు సమయంలో వివరాలు సరిగ్గా నమోదు చేసుకొని దరఖాస్తుదారులు, నూతన ప్రజా పాలన దరఖాస్తుల సైతం ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా సమర్పించవచ్చని



ఆయన తెలిపారు. ప్రజా పాలన సేవా కేంద్రాల్లో వినియోగించే సాఫ్ట్వేర్ పనితీరును రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. లబ్ధిదారుల ఆధార్ కార్డు/తెల్ల రేషన్ కార్డు వివరాల ద్వారా ప్రజా పాలన దరఖాస్తును గుర్తించాలని, అనంతరం తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, గ్యాస్ కనెక్షన్ నెంబర్/విద్యుత్ మీటర్ నెంబర్ మ్యాచ్ ఐతే సదరు లబ్ధిదారులను గ్యారంటీ పథకాల కింద ఎంపిక చేసామని, వివరాలు మ్యాచ్ కాని పక్షంలో మరోసారి సరైన వివరాలు నమోదు చేయాలని అన్నారు.తెల్ల రేషన్ కార్డు వివరాలను ముందుగా వ్యాలిడేట్ చేయాలని, ముందస్తుగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారినిగా గుర్తించిన తర్వాత సదురు దరఖాస్తుదారులు అందించే గ్యాస్ కనెక్షన్ నెంబర్ వివరాలు, విద్యుత్ మీటర్ నెంబర్ వివరాలు వ్యాలిడేట్ చేయాలని అన్నారు. ఒక తెల్ల రేషన్ కార్డు పై ఒక గ్యాస్ కనెక్షన్, ఒక విద్యుత్ మీటర్ కనెక్షన్ కు మాత్రమే గ్యారెంటీ పథకాలు వర్తిస్తాయని అన్నారు. ప్రజా పాలన సేవా కేంద్రాలలో అవసరమైన మేర దరఖాస్తులు అందుబాటులో ఉండాలని, ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటు పై విస్తృత ప్రచారం కల్పించాలని, ప్రజాపాలన సేవా కేంద్రాలో విధుల నిర్వహణ, సాఫ్ట్ వేర్ లో వివరాల నమోదుపై క్షేత్రస్థాయి సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని ఆయన కలెక్టర్ లకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లాలోని తహశీల్దార్స్ ,మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులతో కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, మాట్లాడుతూ ఎంపిడిఓ, మున్సిపాల్ కార్యాలయాలలో ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు జరిగిందని, ఈ సేవా కేంద్రాలలో గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకాలలో ఏదైనా తప్పులు ఉన్నచో రేషన్ కార్డు, ఆధార్ కార్డు, విద్యుత్ బిల్, గ్యాస్ పాస్ బుక్, ద్వారా పైన పేర్కొనబడిన కేంద్రాలలో సరి చేసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) డేవిడ్, డి ఆర్డిఓ పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, డిప్యూటీ సీఈవో నర్మద, మున్సిపల్ కమిషనర్ రవీందర్, డోర్నకల్ మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.జ



# పోచమ్మ కుంటను మోడల్ డివిజన్‌గా అభివృద్ధి చేస్తా



## వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ టౌన్, మార్చి 5, మేజర్ న్యూస్: 54 వ డివిజన్ పోచమ్మకుంటను మోడల్ డివిజన్‌గా మారుస్తా అని డివిజన్ పర్యటనలో భాగంగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని అన్నారు.హన్మకొండ 54 వ డివిజన్ పోచంమకుంట లో మంగళవారం వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి డివిజన్ పర్యటన చేసి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. హనుమాన్ దేవాలయం ఎదుట అపూర్వ ఎంక్లెవ్ వద్ద 20 లక్షలతో పైప్ లను అభివృద్ధి పనులను ప్రారభించారు. మహిళా సంఘాలకు, వడ్ల సంఘాలకు ఉప్పర కుల సంఘాలకు కమ్యూనిటీ హాల్స్ ఏర్పాటు చేస్తానని అన్నారు కాలనీలో తిరుగుతూ రోడ్లు, డ్రైన్ ను మున్సిపల్ ఏ.ఈ. డి.ఈ లతో కలిసి పరిశీలించడం జరిగింది. అలాగే డివిజన్ లో పోచమ్మ స్మశాన వాటికిను మోడల్ స్మశాన వాటికను చేస్తానని, డివిజన్ ను మోడల్ డివిజన్ గా మారుస్తానని అన్నారు. అవసరమైన వాటికి ప్రతిపాదనలు తయారు చేయాలని ఏ.ఈ. డి.ఈ. లను ఆదేశించారు.ఈ



కార్యక్రమంలో కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, గుంటి కుమార్ కూర సురేందర్, మాజీ కార్పోరేటర్లు తాడిశెట్టి విద్యాసాగర్ , వీరగంటి రవీందర్, డివిజన్ అధ్యక్షుడు కొండుక ప్రదీప్ కుమార్, నల్ల సత్యనారాయణ, గుంటి స్వప్న, వరుణ్ గౌడ్, సుమన్, సురేష్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డును మరో చోటికి మార్చాలి



## కాంగ్రెస్ నాయకుడు బానోత్ వెంకన్న

మరిపెడ, మార్చి05,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని కున్యాతండా గుట్టవద్ద ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డును మరో చోటికి మార్చాలని, తండా వాసుల ఇబ్బందులు తొలగించేందుకు ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ జిల్లా కలెక్టర్ కు లేఖ ద్వారా కోరినట్లు మరిపెడ కాంగ్రెస్ నాయకుడు బానోత్ వెంకన్న తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ అభ్యర్థన లేఖను మంగళవారం జిల్లా కలెక్టర్ కు అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు బానోత్ వెంకన్న మాట్లాడుతూ కున్యతండా సమీపంలో ఉన్న డంపింగ్ యార్డు తండాకు ఆనుకుని ఉండటంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. దుర్గంధం, పొగతో ప్రజలు శ్వాసకోస ఇబ్బందులు పడుతున్నారన్నారు. 2019లో నిర్మించిన డంప్యార్డు మొత్తం మున్సిపాలిటీలో సేకరించిన వ్యర్థాలన్నింటినీ ఇక్కడే వేయడంతో కున్యాతండా వాసులు ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. దీంతో డంపుయార్డును తరలించాలని కున్యాతండా వాసులు ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ ను కోరగా ఈ విషయమై స్పందించిన ఆయన సమస్యలను అత్యంత ముఖ్యమైనవిగా పరిగణించి, కున్యాతండా నుండి డంపింగ్ యార్డును మరోచోటికి మార్చటం కోసం కలెక్టర్ కు అభ్యర్ధన పత్రం ఇచ్చినట్లు తెలిపారు.

దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నట్లు వెంకన్న తెలిపారు. వినతి అందించిన వారిలో బానోత్ రవి, బానోత్ నరేష్, బానోత్ రాజ్ కుమార్, బానోత్ రవి, బానోత్ లింబా, బానోత్ దస్రా,బానోత్ ఆలూ, బానోత్ ప్రసాద్, తదితరులున్నారు.

# పట్టుదలతో చదివి ప్రభుత్వ కొలువు సాధించిన పొడిచేటి సునీత



గూడూరు మార్చి 5 మేజర్ న్యూస్ (సూర్య ) రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యోగ నియామక కార్యక్రమంలో డిగ్రీ లెక్చరర్ ఉద్యోగ నియామక పత్రం అందుకున్న పొడిచేటి సునీత,22 వివరాల్లోకి వెళితే మండలంలోని నాయకపల్లి గ్రామా నికి చెందిన సునీత పొడి చేటి భర్త దూపటి శ్రీనివాస్ సునీత చిన్ననాటి నుండి చదువులో రాణిస్తూ వివాహము అయిన అనంతరం కూడా చదువును కొనసాగిస్తూ పీజీ 2019లో వరకు చదివి మహబూబాబాద్ లో ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళ డిగ్రీ కళాశాల గెస్ట్ లెక్చరర్ గా పనిచేసి గృహిణిగా పని చేస్తూ పిల్లలను అత్యున్నత చదువులు చదివిస్తూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల లో బోధన చేయుటకు కొలువులు ప్రకటించిన క్షణం నుండి పట్టుదలతో చదివి డిగ్రీ లెక్చరర్గా ఉద్యోగం నియామక పత్రాన్ని అందుకొని పట్టుదల ఉంటే సాధించనిది ఏదీ లేదని నిరూపించిన పొడిచేటి సునీత మహిళలకు ఎంతో స్ఫూర్తిదాయకం, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన భర్త ప్రోత్సహం సహకారంతో గృహిణిగా తన కూతురు కుమారుడుని చదివించుకుంటూ తన చదువును కొనసాగించానని భారతదేశ ప్రథమ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే తనకు ఆదర్శమని బడుగు బలహీన వర్గాల గ్రామీణ ప్రాంత విద్యార్థిని విద్యార్థుల అభివృద్ధి కి కృషి చేస్తానని ఆమె అన్నారు.

# ట్రాఫిక్ కేసులు జాతీయలోక్ అదాలత్‌లో పరిష్కరించుకోండి కాజిపేట్ ట్రాఫిక్ సిఐ

వరంగల్ లీగల్ :మార్చి 5 మేజర్ న్యూస్ (సూర్య) ట్రాఫిక్ కేసులు ఈనెల 16న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కరిం చుకోవాలని కాజిపేట్ ట్రాఫిక్ పోలీస్ ఇన్స్పెక్టర్ కే సుజాత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డ్రంకెన్ డ్రైవ్, డ్రైవింగ్ లైసెన్స్ కేసు, మైనర్ డ్రైవింగ్ కేస్ లలో వాహనం సీజ్ చేయబడితే నేటి నుండి ఈనెల 16 వరకు హన్మకొండ రెండవ శ్రేణి మెజిస్ట్రేట్ కోర్టులో నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్ లో తక్కువ జరిమానాతో సులభంగా పరిష్క రించుకునే అవకాశం ఉంటుందని ఆయా ట్రాఫిక్ కేసుల కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ట్రాఫిక్ కేసుల నుండి విముక్తి చేసుకోవాలన్నారు. డ్రంకెన్ డ్రైవ్ కేసులు ఉన్నవారు, వారి ఆధార్ కార్డ్ జిరాక్స్, వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సు కేసులు ఉన్నవారు, ఆధార్ కార్డ్, మీ సేవ లో లైసెన్సు కొరకు దరఖాస్తు చేసుకున్న రశీదు తీసుకుని రావాల్సి ఉంటుందని,అలాగే మైనర్ డ్రైవింగ్ కేసుల కు సంబంధించిన కేసులు ఉన్నవారు ,బర్త్ సర్టిఫికెట్, లేక పదవ తరగతి మెమో మొదలైనవి తీసుకుని రావాల్సి ఉంటుందని అన్నారు. ఈ అవకాశాన్ని కేసు ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ప్రాణం తీసిన చేపల వేట

### - వాగులో ప్రమాదవశాత్తు మృతి చెందిన యువకుడు

### - మరిపెడ మండలం ఉల్లేపల్లిలో విషాదం



మరిపెడ, మార్చి 05, మేజర్ న్యూస్ (సూర్య):చేపల వేట యువకుడి ప్రాణం తీసింది. ఈ విషాద ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఉల్లేపల్లి గ్రామంలో మంగళవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఉల్లేపల్లి గ్రామానికి చెందిన ఆబోతు ఎల్లయ్య(32) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.అయితే మంగళవారం వ్యవసాయక్షేత్రానికి వెళ్తుండగా గ్రామానికి చెందిన మాలోత్ హాలూ,మాలోత్ భావ్ సింగ్, మాలోత్ వెంకన్న, మరికొందరు చేపలు పడుతుండగా వారితో పాటుగా చేపలు పట్టేందుకు వాగులోకి దిగినట్లు తెలుస్తోంది.ఈ క్రమంలోనే ప్రమాదవశాత్తు చనిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు.కాగా విద్యుత్ తో చేపలు పడుతుండగా ఈ ఘటన చోటు చేసుకున్నట్లు అనుమానిస్తున్నారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. మృతుడికి భార్య ఓ కుమార్తె ఉన్నారు.

## అర్హులైన పేదలకు వెంటనే పట్టాలు ఇవ్వాలి: సిపిఎం



మహబూబాబాద్ టౌన్ ,మార్చి05, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో ప్రభుత్వ స్థలాల్లో ఏళ్ల తరబడి గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేదలకు జీఓ నంబర్ 58 ప్రకారం ఇళ్ళ పట్టాలు పంపిణీ చేయాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు లీడర్ సుర్ణపు సోమయ్య మాట్లాడుతూ పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసే వరకు సీపీఎం పక్షాన పోరాడుతామన్నారు.అనంతరం ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, పట్టణ కమిటీ నాయకులు హేమ నాయక్, తజ్జు, షేర్ల శ్రీనివాస్, ఉపేంద్ర, అనిత, కళావతి, రెహనా, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దు



నర్సింహులపేట,మార్చి05 సూర్య మేజర్ న్యూస్.శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దని తొర్రూర్ డిఎస్పి సురేష్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు.పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.రాబోయే పార్లమెంటు ఎన్నికల నిర్వాణలో భాగంగా మండల పరిధిలోకి వచ్చే 26 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు.ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ సిఐ సంజీవ,ఎస్ఐ సతీష్ తదితరులు ఉన్నారు.

## సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులను

# గడువులోగా పూర్తి చేయండి

### వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య డిఎం ఈ డాక్టర్ వాణి తో కలిసి అధికారులతో పనుల ప్రగతిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చ్ 5 మేజర్ న్యూస్ (సూర్య)సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ పి ప్రావిణ్య అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ వాణితో కలిసి వరంగల్ నగరంలో కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనుల పురోగతిని ఆధికారులతో సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు.ఈ సమీక్షలో అడిషనల్ డి ఎం ఈ శివరాంప్రసాద్, కాళోజి నారాయణ రావు హెల్త్ యూనివర్సిటీ విసి డాక్టర్ కరుణాకర్ రెడ్డి ఎంజీఎం, కేఎంసీ సూపరింటెండెంట్లు చంద్రశేఖర్, మోహన్ దాస్, ఆర్ అండ్ బి ఎస్ఈ నాగేంద్ర, ఈఈ



జితేందర్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన గూడ అరుణ్ ను మగ్దుంపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ చీకటి స్వరూప ఓదయ్య గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు వరంగంటి కుమారస్వామి, చెన్నారావుపేట సొసైటీ డైరెక్టర్ ఇస్లావత్ గోపి, మండల పార్టీ నాయకులు బండారి సాంబయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు బైరగోని రాజ్ కుమార్, మామిడాల సాయి తేజ, తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఆర్థిక పరిపుష్టికి సిఏల పాత్ర కీలకం




హనుమకొండ టౌన్, మార్చి5, మేజర్ న్యూస్:చార్టెడ్ అకౌంటెంట్లు నవభారత నిర్మాణంలో దేశ ఆర్థిక పరిపుష్టికి కీలకపాత్ర పోషిస్తున్నారనీయు యువత సిఏ కోర్స్ అభ్యసించడానికి ముందుకు రావడం సంతోషకరమైన పరిణామమని ప్రముఖ చార్టెడ్ అకౌంట్ పూర్వ వరంగల్ బ్రాంచ్ ఆఫ్ ఎస్ఆర్ఐసి ఆఫ్ ఐ సి ఏ ఐ అధ్యక్షులు సిఏ పీ.వీ నారాయణరావు అన్నారు. ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా వజ్రోత్సవాల సందర్భంగా వరంగల్ బ్రాంచ్ ఆఫీస్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం సందర్భంగా సీఏ పి.వి నారాయణరావు గతంలో వరంగల్ బ్రాంచ్ అధ్యక్షులుగా విశేష సేవలు అందించినందుకు గాను, రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో ఐ సి ఏ ఐ అందించిన విలువైన సేవలకు ఘనంగా సన్మానించినారు. కొత్తగా ప్రమాణస్వీకారం చేసిన మేనేజింగ్ కమిటీ చైర్మన్ సిఏ భగవాన్దాస్ ముందాడ , తక్షణ మాజీ చైర్మన్ సిఏ. హరికృష్ణ రాయబారపు, అతిథులుగా ఎస్ ఆర్ ఐ సి ఆఫ్ ఐసిఏఐ సి ఏ గీత, ప్రముఖ చార్టెడ్ అకౌంట్లు, పి. వి నారాయణరావు చేసిన సేవలు ఏఏ రంగంలో వారు సల్పిన విశేష కృషి ఎంతోమంది యువ విద్యార్థులు చార్టెడ్ అకౌంటెంట్ చదవటానికి ముందుకు వస్తున్నారని వారు కొనియాడుతూ శాలువతో సన్మానించారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరి గుడిసె దగ్ధం

### లింగగిరిలో చోటు చేసుకున్న సంఘటన

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూరి గుడిసె దగ్ధమైన సంఘటన మండలంలోని లింగగిరి గ్రామంలో మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం... ఇదే





గ్రామానికి చెందిన శివరాత్రి సమ్మయ్య కు చెందిన పూరి గుడిసెలో మంగళవారం తెల్లవారుజామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు



చెలరేగాయి. మంటల కారణంగా గుడిసెకు నిప్పంటుకొని గుడిసె మొత్తం పూర్తిగా దగ్ధమైంది. గుడిసెలో ఉన్న బీరువా, మంచాలు, దుస్తులు, ఏడు క్వింటాళ్ల బియ్యం, బీరువాలో ఉన్న రూ.1 లక్ష 53 వేల నగదు, బ్యాగులో ఉన్న రూ.50 వేలు ఇతర వస్తు సామాగ్రి మొత్తం కాలి బూడిద అయినట్లు బాధితుడు శివరాత్రి సమ్మయ్య రోధిస్తూ తెలిపాడు. నిరుపేద కుటుంబానికి చెందిన ఇల్లు కాలిపోయి వీధిన పడ్డ బాధితుడి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.